సూర్య

www.suryaa.com

17వ వసంతంలోకి

నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట

శుక్రవారం 26, జనవరి 2024 పేజీలు - 8


# సూర్య దినపత్రిక, క్యాలెండర్ ఆవిష్కరణ

## సూర్య క్యాలెండర్, డైరీని ఆవిష్కరించిన ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి, సిఐ గాంధీ నాయక్, ఎస్.ఐ. శోభన్ బాబు, ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు గార్లపాటి ప్రసాద్






హాలియా, మేజర్‌న్యూస్ : నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి బుధవారం సూర్య దినపత్రిక డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పత్రికలు ప్రజలకు, ప్రభుత్వానికి వారదులుగా పనిచేస్తాయని సమస్యను వెలికి తీసి ప్రభుత్వం దృష్టికి అధికారుల దృష్టికి తీసుకు వచ్చినప్పుడే సమస్యలు పరిష్కారం కావడానికి ఎక్కువగా దోహదపడతాయి అన్నారు. సూర్య దినపత్రిక రాష్ట్రంలోనైనా నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని అన్ని మండలాలలో సైతం వార్తలను నిర్భయంగా నిర్మోహమాటంగా రాయుటకు వెనకాడబోరని నిజమైన సమస్యలను నిర్మోహమాటంగా రాసినప్పుడే జర్నలిజం అంటారనీ అన్నారు. సూర్య దినపత్రిక 18 సంవత్సరములు ఆంధ్ర, తెలంగాణలో ఎన్నో సేవలు ఎన్నో నిజాలు నిర్భయంగా బయట పెట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బైరెడ్డి కోటిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డి, హాలియా మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, యువ నాయకుడుసుధాకర్ రెడ్డి, ఎండిఓ, ఎంపీడీవో చింతగూడెం కార్యదర్శి చింతగూడెం సర్పంచ్ లింగమ్మ, ముఖ్య సలహాదారుడు రామయ్య, ఎంపీటీసీ యాదయ్య, ఉప సర్పంచ్ కటికం కోటిరెడ్డి. జిల్లా ఎస్సీ యూత్ అధ్యక్షుడు రాము, సాంబయ్య, నామ నాగరాజు, కూరాకుల సైదులు, సింగం వెంకటయ్య, నామ ప్రవీణ్, సింగం శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయంలో నిత్యారాధనలు

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో గురువారం నిత్య ఆరాధనలు శాస్త్రయుక్తంగా సాగాయి హరిహరులను ఆరాధిస్తూ మొక్కులు చేపట్టారు. వేకువజామున సుప్రభాతం చేసి పూజారులు హారతి నివేదించారు. ఉత్సవమూర్తులకు అభిషేకించి అర్పించారు. వేదమంత్రాలతో ప్రధానాలయంలో సుదర్శన నారసింహ హెూమం చేపట్టారు. విశ్వక్సేన ఆరాధనతో నారసింహ కళ్యాణం చేశారు. చరమూర్తుల మందిరంలో రామలింగేశ్వర స్వామిని కొలుస్తూ అభిషేకం చేశారు. పాత గుట్టలో నిత్యారాధనలు కల్యాణోత్సవ పర్వాలు జరిగాయి. గురువారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఖజానా 16,84,008.



# 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి






## జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి

నల్లగొండ జిల్లా బ్యూరో

14వ జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో నిర్వహించిన ర్యాలీని ప్రారంభించిన జిల్లా క లెక్టర్. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్‌గా నమోదు చేసుకోవడం తో పాటు ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు. గురువారం 14వ జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా నల్లగొండ జిల్లా కేంద్రంలో ఎన్.జి. కళాశాల వద్ద నిర్వహించిన అవగాహన ర్యాలీని నల్లగొండ జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీలో 'నేను ఓటరుగా గర్విస్తున్నాను', 'నేను తప్పక ఓటు వేస్తున్నాను' అనే ప్లే కార్డులు ప్రదర్శిస్తూ ఎన్జీ కళాశాల వద్ద నుండి వయా రామగిరి మీదుగా క్లాక్ టవర్ వద్దకు నిర్వహించారు. అనంతరం క్లాక్ టవర్ వద్ద సమావేశం నిర్వహించారు. ఈ ర్యాలీ లో జిల్లా కలెక్టర్ తో పాటు అదపను కలెక్టర్(రెవెన్యూ) జె. శ్రీనివాస్, రిటైర్డ్ ఐ.ఏ.ఎస్ అధికారి చోల్లేటి ప్రభాకర్, జడ్.పి.వి.సి.ఈ. ఓ. ప్రేమ్ కరణ్ రెడ్డి, ఆర్.డి.ఓ రవి, సమాచార హక్కు పరిరక్షణ సమితి జాతీయ చైర్మన్ బొమ్మర బోయిన కేశవులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, పలు కళాశాల విద్యార్థిని విద్యార్థులు, ఎన్.సి.సి ఎన్.ఎస్.ఎస్, స్కౌట్స్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం అని, ప్రజలందరూ ప్రజాస్వామ్య వ్యవస్థలో భాగస్వాములే అని అన్నారు. భారత ఎన్నికల సంఘం ప్రతి ఓటర్ నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రశాంత, స్వేచ్ఛాయుత వాతావరణంలో నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు హక్కు వినియోగించుకొని ఎన్నికల్లో ఓటు వేయాలని అన్నారు. పట్టణ ప్రాంతంలో ఓటర్లు ఓటు వేసేలా ఓటింగ్ శాతం పెంచేందుకు అవగాహన కలిగించాలని అన్నారు. 80 సంవత్సరాలు దాటిన వయో వృద్ధులకు, దివ్యాంగులకు ఇంటి వద్ద నుండి ఓటు వేయుటకు "హోం ఓటింగ్ సౌకర్యం" ఎన్నికల సంఘం అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఓటుకు ఎంతో ప్రాముఖ్యత ఉన్నదని, భారత రత్న డాక్టర్ బి.ఆర్. అబేద్కర్ డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్‌గా రూపొందించిన భారత రాజ్యాంగం ద్వారా ఓటు హక్కు అవకాశం కలిగిందని తెలిపారు. ఓటర్ జాబితాలో తమ పేరు కలిగి ఉన్నారా ఓటర్‌లు చెక్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అర్హత కలిగిన నూతనంగా ఓటర్‌గా నమోదైన ప్రతి ఓటర్‌కు ఫోటో ఓటర్ గుర్తింపు కార్డ్ అంద చేయడం జరుగుతుందని అన్నారు. త్వరలో జరగనున్న నల్లగొండ, వరంగల్, ఖమ్మం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో అర్హత కలిగిన పట్టభద్రులు అందరూ కొత్తగా ఓటర్ జాబితాలో నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. గ్రాడ్యుయేట్ ఎన్నికలలో ఓటర్ జాబితా తాజాగా రూపొందించడం జరుగుతుందని, ఇది వరకు ఓటర్‌గా నమోదు అయిన వారు కూడా మళ్లీ కొత్తగా ఓటర్ గా నమోదు చేసుకోవాలని తెలిపారు. 2023 నవంబర్ 1 నాటికి మూడు సంవత్సరాల ముందు నవంబర్ 1 వ తేదీ 2020 నాటికి గ్రద్యుయేట్‌గా ఉత్తీర్ణత సాధించి ఉండాలని, నియోజకవర్గంలో సాధారణ నివాసితులై ఉండాలని తెలిపారు. అదనపు కలెక్టర్(రెవెన్యూ) జె. శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కుకు ఎంతో ప్రముఖ్యత ఉందని అన్నారు. భారత ఎన్నికల

మిగతా 2లో

# అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటు నమోదు చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే

యాదాద్రి భువనగిరి, మేజర్‌న్యూస్ ః 14వ జాతీయ ఓటరు దినోత్సవం పురస్కరించుకొని గురువారం భువనగిరి ప్రభుత్వ జూనియర్ కాలేజీ నుండి ఎం.పి.డి.ఓ కార్యాలయం వరకు నిర్వహించిన ఓటరు అవగాహన ర్యాలీలో ఉద్యోగులు, యువత, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యాక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ తొలుత జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీ అనంతరం ప్రతి ఒక్కరూ తాము ఓటు హక్కు కలిగి వుంటామని, ఓటు హక్కును సద్వినియోగం చేసుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... 14వ జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలమైన ఓటును ప్రతి ఒక్కరూ కలిగి వుండాలని, అలాగే ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. 2024 సంవత్సరం జనవరి ఒకటవ తేదీ నాటికి 18 సంవత్సరాలు నిండిన యువత తప్పని సరిగా ఓటు నమోదు కలిగి ఉండాలని, త్వరలో పార్లమెంట్ ఎన్నికలు వస్తున్నాయని ఈ సంవత్సరం చాలా ప్రత్యేకమమైనదని, ప్రపంచంలో 60 దేశాలలో ఎన్నికలు నిర్వహించబడుతున్నాయని, దీనిలో మన దేశం ఒకటని, పెద్ద ఎత్తున అధిక సంఖ్యలో ఓటర్లు ఉన్నారని, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ముఖ్యమైనదని అన్నారు. కొత్త ఓటర్లను నమోదు చేయడం, లేని వారిని తొలగించడం సంబంధించి ప్రతి పోలింగ్ కేంద్రంలో అప్డేట్ చేస్తున్నామని, ప్రత్యేక ఓటురు సవరణ కార్యక్రమంలో భాగంగా వచ్చే ఫిబ్రవరి 8 వ తేదీన ఓటరు జాబితా ప్రచురించబడుతుందని తెలిపారు. 18 నుండి 19 సంవత్సరాల వయస్సు గల ఓటర్లు, యువత పైన ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నామని తెలిపారు. జిల్లా మొత్తంలో 812 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, ఆలేరు, భువనగిరి నియోజకవర్గాలకు సంబంధించి 566 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, గత అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ఓటింగ్ కార్యక్ర మం జరిగిందని, ఇందుకు కృషి చేసిన రిటర్నింగ్ అధికారి నుండి బూత్ లెవెల్ స్థాయి అధికారి వరకు అందరికి అభినందనలు తెలుపుతున్నానని అన్నారు.నల్లగొండ గ్రాయడ్యుయేట్ ఎన్నికలకు సంబంధించి పట్టభద్రులంగా ఫామ్ 18 ద్వారా తమ ఓటు నమోదు చేసుకోవాలని, ఎపిక్ కార్డు ఎక్కడ వుంటే ఆ నియోజకవర్గంలో ఓటు హక్కు పొందాలని సూచించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో అందరూ తమ ఓటు వినియోగించుకోవాలని ప్రజలను కోరారు. కార్యక్ర మంలో జిల్లా రెవెన్యూ(అదనపు కలెక్టర్ ఏ. భాస్కరరావు, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి. వీరారెడ్డి, జిల్లా అంబాసిడర్, పర్వతారోహకురాలు అన్విత రెడ్డి, జిల్లా అధికారులు, ఉద్యోగులు, యువత, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.


సూర్య విలేకరులు కావలెను

నల్లగొండ జిల్లాలోని మిర్యాలగూడ రూరల్, మిర్యాలగూడ టౌన్, మాడ్గులపల్లి, వేములపల్లి, దామరచర్ల, తిప్పర్తి, త్రిపురారం, నార్కట్‌పల్లి, గుర్రంపోడు, పెద్దవూర, నకిరేకల్, కట్టంగూరు.

సూర్యాపేట జిల్లాలోని సూర్యాపేట బ్యూరో, సూర్యాపేట, సూర్యాపేట టౌన్, ఆత్మకూర్ (ఎస్), మఠంపల్లి, మండలాల్లో విలేకరులుగా పనిచేయడానికి ఆసక్తి ఉన్న వారు ఈ దిగువన ఉన్న ఫోన్ నెంబర్‌కు సంప్రదించగలరు.

సంప్రదించవలసిన నెంబరు

దోసపాటి సత్యనారాయణ

ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో - 9440137060

సూర్య



# నిరంజన్ రెడ్డిని డిస్మిస్ చేయాలని డిమాండ్



నల్లగొండ జిల్లా అర్బన్‌న్యూస్ ః నిరంజన్ రెడ్డిని డిస్మిస్ చేయాలని సహకరించిన యాదాద్రి డిఇఓ నారాయణ రెడ్డి, ఎంఇఓ నాగవర్ధన్ రెడ్డిని సస్పెండ్ చేయాలని బిసి సంక్షేమ శాఖ జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యాదాద్రి జిల్లా చౌటుప్పల్ మండలంలో గత 2 సంవత్సరాలుగా విధులకు హాజరు కాకుండా హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ ప్రతి నెలా జీతం తీసుకుంటూ, బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల జీవితాన్ని నాశనం చేస్తున్న ఉపాధ్యాయుడు ముదిరెడ్డి నిరంజన్ రెడ్డిని శాశ్వతంగా విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. 2 సంవత్సరాలుగా అతనికి సహకరిస్తున్న యాదాద్రి డిఇఓ నారాయణ రెడ్డి, ఎంఇఓ నాగవర్ధన్ రెడ్డిలను సస్పెండ్ చేయాలని నల్లగొండ జిల్లా బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు దుడుకు లక్ష్మి నారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# బాలు నాయక్‌కు మంత్రి పదవి ఇవ్వాలి

## మేడే సైదులు



దేవరకొండ, మేజర్‌న్యూస్ ః తెలంగాణ రాష్ట్రం నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం వెనుకబడిన ఈ గిరిజన ప్రాంతం అభివృద్ది చెందాలంటే జరగబోయే మంత్రివర్గ విస్తరణలో నల్లగొండ జడ్పీ చైర్మన్‌గా, రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన సుదీర్ఘ అనుభవం ఉన్న గిరిజన నాయకుడు పరిపాలన అనుభవం ఉన్న నేతగా ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్‌కు మంత్రి పదవి ఇవ్వాలని దేవరకొండ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు మేడే సైదులు గురువారం ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో కోరారు.

# ఎమ్మార్పీఎస్ చివ్వెంల మండల అధ్యక్షునిగా సిరపంగి నవీన్



చివ్వెంల, మేజర్‌న్యూస్ ః మహానేత మాన్యశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు గురువారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నుకో వడం జరిగింది. ఈ కార్యక్రమానికి బొడ్డు విజయ్ మాదిగ అధ్యక్షత వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సూర్యాపేట జిల్లా ఇన్చార్జి మొలకలపల్లి రవి మాదిగ, ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చింత వినయ్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎర్ర వీరస్వామి మాదిగ, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు గుద్దేటి ఎల్లయ్య మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరపంగి లింగస్వామి మాదిగ, జిల్లా కార్యదర్శి మొలుగురి రాజ్ మాదిగ ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నిక జరిగింది. ఎమ్మార్పీఎస్ చివ్వెంల మండల అధ్యక్షునిగా సిరపంగి నవీన్ మాదిగ, అధికార ప్రతినిధి మొలుగురి సునీల్ మాదిగ, ప్రధాన కార్యదర్శులుగా ఏర్పుల పృధ్వి మాదిగ, బొడ్డు రాకేష్ మాదిగ, ఉపాధ్యక్షులుగా భాష పొంగు బుచ్చిబాబు మాదిగ, చెరుకుపల్లి ప్రవీణ్ మాదిగ, బలుగూరి ఆజాద్ మాదిగ, కార్యదర్శిగా కొంగల మహేష్ మాదిగ, ఎంఎస్పీ పార్టీ చివ్వెంట మండల అధ్యక్షులుగా చెరుకుపల్లి కిరణ్ మాదిగ, ఎంఎస్పీ చివ్వెంల మండల అధ్యక్షునిగా బొల్లికొండ గణేష్ మాదిగను అన్ని కమిటీలను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు చెరుకుపల్లి సతీష్, కొండల సతీష్ మాదిగ, మోహన్ మాదిగ, కోడి లక్ష్మణ్ మాదిగ, కొండేటి అరవిండ్ మాదిగ, సిరపంగి ప్రసాద్ మాదిగ, నందిపాటి నాగరాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

## తాసిల్దార్ జ్యోతి



కనగల్, మేజర్‌న్యూస్ ః 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని ఓటర్ దినోత్సవ సందర్భంగా తాసిల్దార్ జ్యోతి గురువారం కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓటరుగా నమోదు చేసుకొని ఓటు హక్కును పొందాల న్నారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయ సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ఐ మర్రి యాదగిరి, డిప్యూటీ తాసిల్దార్ పార్వతమ్మ, ఎమ్మార్ై ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ విగ్నేష్, జూనియర్ అసిస్టెంట్ రాములు, బిఎల్వోలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎంఆర్‌పియస్ కార్యవర్గం ఎన్నిక



బొమ్మలరామారం, మేజర్‌న్యూస్ ; ఎస్సీ వర్గీకరణ తుది దశకు చేరుకున్న సంధర్భంగా మాదిగ జాతి సోదరులంతా మంద కృష్ణ మాదిగ అడుగు జాడలలో నడవాలని ఎంఆర్‌పీయస్ మండల కన్వీనర్ మైలారం జంగయ్య అన్నారు. గురువారం మండలంలోని సోలిపేట గ్రామంలో ఎంఆర్‌పీస్ గ్రామ కమిటి ఎన్నుకున్నారన్నారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా రాజు, చిలిమల్ల మధు, ఉపాధ్యక్షులుగా మాందాల ఉదయ్ కిరణ్, పెద్ద వెంకటేష్, రవీందర్, శివయ్య, కృష్ణ, వెంకటేష్ పాల్గొన్నారు.

# 2 లక్షల ప్రమాద బీమా చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే

రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని లక్ష్మాపురం గ్రామానికి చెందిన మండే యాదయ్య ప్రమాదవశాత్తు మరణించారు. అతనికి ప్రమాద బీమా చెక్కు 2 లక్షలు రావడంతో చెక్కును, నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, మీండే యాదయ్య కుటుంబ సభ్యులకు అందజేసి కుటుంబంను ఎల్లవేళలా ఆదుకుంటామని చిరుమర్తి లింగయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం, టిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు బత్తుల వెంకటేశం, ఉప సర్పంచ్ బత్తిని మహేష్ గౌడ్, మాజీ సర్పంచ్ బత్తుల శంకరయ్య, నాయకులు కోయగూరి వెంకటేశం, పులిపలుపుల వీరస్వామి, మారగోని వెంకటేశం, అనంత చారి, నీల నరసింహ, జోగుల సత్యనారాయణ, బద్దం గోపాల్, కొమ్ము నరసింహ, నాలిక శీను, బద్దం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీ భ్రమరాంభ సమేత శ్రీ మల్లికార్జున స్వామి 5వ వార్షిక మహోత్సవాలు





రామన్నపేట, మేజర్‌న్యూస్ : రామన్న పేట పట్టణంలోని శ్రీ భ్రమరాంభ సమేత శ్రీ మల్లికార్జున స్వామి 5వ వార్షిక మహోత్సవాలు ఈనేల23-24 తేదిలో శ్రీ మల్లికార్జున స్వామి ఆలయం నిర్వాహాకులు, బెక్కం నిఖిల్ స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. మంగళవారం ఉదయం గణపతి పూజ, గౌరీ పూజ, ప్రధాన హెూ మములు, బుధవారం ఉదయం అష్టదిక్వాలకుల బలి హరణ,11:30 నిమిషాలకు శ్రీ భ్రమరాంభ సమేత శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం, అగ్ని గుండ ప్రవేశం, వేద ఆశీర్వచనం, అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. ఈ ఉత్సవాలకు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి కళ్యాణోత్సవం కన్నుల పండుగగా జరిగింది. ఈ సందర్భంగా బెక్కం నిఖిల్‌స్వామి మాట్లాడుతూ ఈ వార్షికోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి శ్రీ భ్రమరాంభ సమేత శ్రీ మల్లికార్జున స్వామి ఆశీర్వచనాలు స్వీకరించారని, బెక్కం నిఖిల్‌స్వామి అన్నారు.

# 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

సంఘం వ్యవస్థాపక దినం అయిన ఈ రోజు ఎంతో ముఖ్యమైన రోజు అని అన్నారు. గతంలో సమాజం లో పురుషులు, మహిళల పట్ల తారతమ్యాలు, మహిళల పట్ల వివక్ష వుండేదని అన్నారు. భారత రాజ్యాంగం అందరికీ సమానత కల్పించిందని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా న మోదు చేసుకోవాలని, స్వీప్ ద్వారా ఓటర్ నమోదు, ఓటు హక్కు వినియోగం పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంత్సరానికి నాలుగు సార్లు ఏప్రిల్1, జూలై 1, అక్టోబర్ 1, జనవరి1 తేదీలలో ఓటర్ జాబితా సవరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నీతి వంతమైన పాలన అందించేందుకు మంచి నాయకులకు ఆలోచించి ఓటు వేయాలని ఓటర్‌లకు విజ్ఞప్తి చేశారు. రిటైర్డ్ ఐ.ఏ.ఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్ మాట్లాడుతూ ఎన్నికల్లో డబ్బు, ఇతరత్రా ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నూతనంగా నమోదైన యువ ఓటర్‌లకు జిల్లా కలెక్టర్ ఫోటో గుర్తింపు ఎపిక్ కార్డులు పంపిణీ చేశారు. 90 సంవత్సరాలు దాటిన వయో వృద్ధులైన ఓటర్‌లను కలెక్టర్ శాలువాతో సన్మానం చేశారు.

## ఐసిడిఎస్ సిడిపిఓ కార్యాలయానికి

# కుర్చీలు విరాళంగా అందజేసిన 'వేదిరె' సోదరులు

మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని కొంపెల్లి గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్తలు వెదిరే సోదరులు మేఘారెడ్డి, విజయేందర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డిలు మునుగోడు ఐసిడిఎస్ సిడిపిఓ కార్యాలయానికి 175 కుర్చీలు గురువారం కార్యాలయంలో విరాళంగా అందజేశారు. మండల కేంద్రంలోని సిడిపిఓ కార్యాలయంలో ప్రాజెక్టు సమావేశం జరిగినప్పుడు అంగన్వాడీ టీచర్లు, అయాలు కూర్చోవడానికి కుర్చీలు లేకపోవడంతో వారు కింద కూర్చోవడం ఇబ్బందిగా ఉంటుందని వారు దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి వేదిరే సోదరులు సిడిపిఓ కార్యాలయానికి 175 కుర్చీలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా సిడిపిఓ కవిత, ఏసిడిపిఓ వెంకటమ్మ,సూపర్వైజర్లు రంగమ్మ, సరస్వతి సరస్వతి వారికి ప్రత్యేక ధన్యవాదాలు చేశారు. వారి సహాయ సహకారాలు మాకు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహాసిల్దార్ ఎం.నరేందర్, డిప్యూటీ తహాసిల్దార్ నేలపట్ల రమేష్, మండల పంచాయతీ అధికారి కుంభం సుమలత రెడ్డి, కొంపెల్లి గ్రామ సర్పంచ్ జాల వెంకటేశ్వర్లు అంగన్వాడీ టీచర్స్ యూనియన్ అధ్యక్షులు రేణుక అన్నపూర్ణ కళమ్మ విజయ తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన పట్టభద్రులు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరుగా దరఖాస్తు చేసుకోవాలి

## తహసిల్దార్ ఏం.నరేందర్

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరుగా దరఖాస్తుకు చివరి తేదీ ఫిబ్రవరి 6



మునుగోడు, మేజర్‌న్యూస్ : అర్హులైన పట్టభద్రులు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరుగా దరఖాస్తు చేసుకోవాలి అని తహసిల్దార్ ఏం.నరేందర్ పట్టభద్రులును కోరారు. గురువారం పత్రిక ప్రటకన విడుదల చేస్తూ త్వరలో జరుగబోయే వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఉపఎన్నికలలో ఓటరుగా నమోదుకోసం ఫాం 18లో దరఖాస్తు చేసుకోవాలి కోరారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరుగా నమోదుకు క్వాలిఫయింగ్ నవంబర్ 1 2023 అని ఈ క్వాలిఫైయింగ్ తేదీకి మూడు సంవత్సరాల ముందు అనగా 01.11. 2020 నాటికి డిగ్రీ లేదా తత్సమాన పరీక్ష ఉత్తర్ణులై ఉండాలి అన్నారు.జనరల్ ఓటు హక్కు ఉన్న (సాధారణ ఎన్నికల్లో ఓటరుగా నమోదైన) మండలంలో మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి పేర్కొన్నారు. గతంలో గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో ఓటరుగా నమోదై ఓటుహక్కు వినియోగించుకున్నప్పటికీ ఆ ఓటు చెల్లదు అన్నారు.అర్హత కలిగిన (గ్రాడ్యుయేషన్ కలిగి ఉండి నియోజకవర్గంలో సాధారణ నివాసియైన) ప్రతి ఒక్కరు తాజాగా ఫారం-18 ద్వారా దరఖాస్తు తప్పనిసరిగా చేసుకోవాలి అన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరుగా దరఖాస్తుకు ఆఖరు తేదీ ఫిబ్రవరి 6 చివరి తేది అన్నారు. అర్హులైన పట్టుద్రుల ఫారం-18ను గడువు తేదీలోగా సంబంధిత ధృవీకరణ పత్రాలతో సహా మీ ఓటుహక్కు ఉన్న మండల తహశీల్దారుకి సమర్పించాలి. అన్నారు. సిఇఓ తెలంగాణ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చు అని తెలిపారు.

## గ్రామీణ కృషి అనుభవం పూర్తి చేసుకున్న

# మల్లారెడ్డి యూనివర్సిటీ విద్యార్థులకు కెవికెలో సర్టిఫికెట్స్



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ః గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమం ద్వారా వ్యవసాయ డిగ్రీ విద్యార్థులకు నూతన పరిజ్ఞానం కొరకు గడ్డిపల్లి వ్యవసాయ పరిశోధన క్షేత్రం కెవికెలో మూడు నెలలపాటు మల్లారెడ్డి యూనివర్సిటీ విద్యార్థులు కృషి అనుభవ కార్యక్రమంలో పాల్గొని వృత్తి నైపుణ్యతను పెంచుకొని వ్యవసాయ పరిజ్ఞానాన్ని పొంది కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా పొందారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ సీనియర్ సైంటిస్ట్ డి. నరేష్ మాట్లాడుతూ విద్యార్థులు వివిధ గ్రామాల్లో ఉంటూ వ్యవసాయ స్థితిగతులను అధ్యయనం చేస్తూ అతిధ్య రైతుల క్షేత్రాలను సందర్శిస్తూ కెవికెలు నూతన సాంకేతిక పరిజ్ఞానం సాగులో మెలకువలు విద్యార్థులకు బోదిస్తూ వారికి కృషి అనుభవాన్ని కలగజేశామని తెలిపారు. రైతుల స్థితిగతులు వారి అనుభవాలు ఎంతో నేర్చుకున్నామని విద్యార్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో 58 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం కెవికె నుండి రావే సర్టిఫికెట్లు పొందారు. ఈ కార్యక్రమంలో సైంటిస్ట్ సిహెచ్ నరేష్, డాక్టర్ టి. మాధురి, ఏ నరేష్, తదితరులు పాల్గొన్నారు. బియస్సి వ్యవసాయ డిగ్రీ చదువుతున్న విద్యార్థులకు గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమం ద్వారా వృత్తి నైపుణ్యత పొంది నూతన వ్యవసాయ పరిజ్ఞానాన్ని పొందగలిగారని, ఈ విజ్ఞానాన్ని రైతులకు అందించడానికి కృషి చేయాలని కేవీకే ఇంచార్జి సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్ డి. నరేష్ అన్నారు. గురువారం నాడు కేవికే గడ్డిపల్లిలో మల్లా రెడ్డి యూనివర్సిటీ, హైదరాబాద్ కు చెందిన బిఎస్సీ వ్యవసాయ డిగ్రీ విద్యార్థుల గ్రామీణ వ్యవసాయ అనుభవ కార్యక్రమం ముగింపు సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొని విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతూ పలు అంశాలపై సూచనలు చేశారు. కేవీకే శాస్త్రవేత్తల పర్యవేక్షణలో విద్యార్థులు వివిధ గ్రామాలలో ఉంటూ వ్యవసాయ స్తితి గతులను అధ్యయనం చేస్తూ అతిద్య రైతు క్షేత్రాలను సందర్శిస్తూ కేవికే లో నూతన సాంకేతికత పరిజ్ఞానంను పంటల సాగులో మెలకువలను బోధిస్తూ విద్యార్థులకు కృషి అనుభవాన్ని కలుగజేస్తూ ఉన్నామని తెలిపారు. 3 నెలల పాటు విద్యార్థులు గ్రామంలోనే ఉంటూ గ్రామీణ స్థితి గతులు, వనరులు, రైతుల పంటల సాగులో ఆచరిస్తున్న పద్ధతులు, నూతన సాగు విధానాలు, సాంకేతిక పరిజ్ఞానం మొదలగు అంశాలు అధ్యయనం చేసి రైతులకు అవగాహన కలిగించారని తెలియజేశారు. కేవీకే శాస్త్రవేత్తల సూచనలు సలహాల ద్వారా గ్రామీణ కృషి అనుభవం పొందడం, ప్రాక్టికల్ గా పంటల సాగు గురించి ఎంతో నేర్చుకున్నామని ఇది ఎంతో ఉపయోగపడుతుందని రావే విద్యార్థులు మహేష్, రాహుల్, అభిరామ్, గణేష్, సూర్య, భాను ప్రకాష్, రవితేజ వారి అనుభవాలు తెలియజేశారు. అనంతరం గ్రామీణ కృషి అనుభవం పూర్తి చేసుకున్న మల్లారెడ్డి యూనివర్సిటీ విద్యార్థులకు ముఖ్య అతిథి కేవికే ఇంచార్జి సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్ డి. నరేష్ సర్టిఫికెట్స్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు సిహెచ్. నరేష్, డా. ఆదర్శ్, డా॥ టీ. మాధురి, ఏ. నరేష్, రావే కోఆర్డినేటర్, డా.సి. యువరాజ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ లతో పాటు 58 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# బహుమతుల దాతకు కృతజ్ఞతలు



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు గ్రామ వాసి ఒర్సు రాజు ప్రతి సంవత్సరం సహాయ సహకారాలు అందిస్తున విధంగా ఈ సంవత్సరం కూడా 26 జనవరి,ఆగస్టు 15 నాడు విద్యార్థిని, విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్సవ దాతగా తన సహాయ సహకారాలు అందిస్తున్నారు. ఈ సందర్భంగా పాఠశాల తరఫున, విద్యా కమిటీ తరఫున వైస్ చైర్మన్ నీలకంఠం నరేష్ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేసారు.

# వాలీబాల్ విజేతలకు బహుమతులు అందజేసిన వేముల వీరేశం



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన మండల స్థాయి వాలీబాల్ పోటీలలో వనిపాకల గ్రామము ప్రథమ బహుమతి గెలుచుకోగా ద్వితీయ బహుమతి వెలిమినేడు గ్రామం గెలుచుకున్నారు. విజేతలకు గురువారం నాడు స్థానిక శాసనసభ్యులు వేముల వీరేశం జట్టు సభ్యులకు షీల్డ్ 10,000 రూపాయల నగదు, ద్వితీయ బహుమతి 5000 రూపాయలు అందజేయడం జరిగింది. ప్రథమ బహుమతి అంతటి పారిజాత నరసింహ గౌడ్ సహకారంతో ద్వితీయ బహుమతి చీమల వీరేశం సహకారంతో ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచు దేశపోయిన మల్లమ్మ పాపయ్య, పిఎస్‌సి చైర్మన్ రఘు మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అండేకార్ అశోక్ పుట్టినరోజు వేడుకలు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం కురుమేడు గ్రామానికి చెందిన సింగల్ విండో డైరెక్టర్, బిఆర్ఎస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు అండేకార్ అశోక్ పుట్టినరోజు వేడుకలు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, గ్రామ ప్రజలు, పలువురు నాయకులు అభినందనలు తెలిపారు. సాయంత్రం కేక్ కట్ చేశారు. అనంతరము పూల బొకేలు అందజేసే, శాలువాతో ఘనంగా సన్మానించారు.

# కాంగ్రెస్ బిఎల్ఏ సమావేశానికి తరలిన నాయకులు



నాగారం, మేజర్‌న్యూస్ ః హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నేషనల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ముఖ్య అతిథిగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన గురువారం జరగబోయే రాష్ట్ర స్థాయి కాంగ్రెస్ బూత్ లెవెల్ ఏజెంట్స్ సమావేశానికి నాగారం మండలం నుండి వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు, బూత్ ఏజెంట్స్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో బయలుదేరి వెళ్లారు. వారిలో దశరథ, కొలిపాక సాయి, లింగాల అంజయ్య, కరుణాకర్, భానుప్రకాశ్, నరేష్, నాగార్జున, వెంకట్ రెడ్డి, చంద్రశేఖర్, అంజయ్య తదితరులు ఉన్నారు.

***మునగాల :*** హైద్రాబాద్ లో జరిగే నల్గొండ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ సమీక్షా









సమావేశానికి మునగాల మండల పార్టీ అధ్యక్షులు జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా నాయకులు కార్యకర్తలు భారీగా తరలి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసి నాయకులు కాసర్ల శ్రీను, దేవినేని రవి, కాసర్ల కోటేశ్వరావు, కాసర్ల వెంకట్, రషీద్, యూసఫ్, ఈదరావు తదితరులు పాల్గొన్నారు.

***నడిగూడేంలో :*** మండల పార్టీ అధ్యక్షులు బూతుకూరు వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో నడిగూడేం నుండి భారీగా కాంగ్రెస్ నాయకులు హైద్రాబాద్ నల్గొండ పార్లమెంటు సమీక్ష కు తరలి వెళ్ళారు. ఈకారక్రమం లో ఎంపీటీసీ గుండు శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీను, ప్రధాన కార్యదర్శి వేపూరి సుధీర్,మండల ఉపాధ్యక్షులు దున్న శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

***తుంగతుర్తి :*** తుంగతుర్తి మండల పరిధిలోని పలు గ్రామాల కాంగ్రెస్ శ్రేణులు ఎమ్మెల్యే మందుల సామిల్ ఆదేశానుసారం, మండల పార్టీ అధ్యక్షులు దొంగర గోవర్ధన్ ఆధ్వర్యంలో ఎల్‌బి స్టేడియంలో జరిగే బూతులు లెవల్ శిక్షణా తరగతులకు తరలి వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త సైనికుల లాగా పనిచేసి పార్టీ అభివృద్ధి కోసం తోడ్పడాలని కోరినారు. కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచులు ఉప సర్పంచ్‌లు ఎంపీటీసీలు గ్రామ శాఖ అధ్యక్షులు బూత్ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆడపిల్లల పట్ల వివక్ష నిర్మూలించాలి

## సిడిపిఓ కవిత

## ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం



మునుగోడు, మేజర్‌న్యూస్ : ఆడపిల్లల పట్ల వివక్ష నిర్మూలించాలి అని సిడిపిఓ కవిత అన్నారు.గురువారం మండల కేంద్రంలో జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రక్షించి ఆడపిల్లలను రక్షించి ఆడపిల్లలను చదివిద్దామని తెలిపారు. బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు ఆడపిల్ల గురించి కార్యక్రమాలను చేయాలన్నారు ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ వెంకటమ్మ సూపర్వైజర్లు రంగమ్మ సరస్వతి అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్‌గా నమోదు చేసుకోవాలి

## సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మన్ బొమ్మర బోయిన కేశవులు

నల్లగొండ జిల్లా బ్యూరో



జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్‌లోని జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీలో జేఎన్టీయు బయోటెక్నాలజీ విభాగం ఆధ్వ ర్యంలో గురువారం నిర్వహించిన జాతీయ ఓటర్ దినోత్సవం అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడతూ భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వాయ్య దేశం అని, ప్రజలందరూ ప్రాజస్వామ్య వ్యవస్థలో భాగస్వాములే అని అన్నారు. భారత ఎన్నికల సంఘం ప్రతి ఓటర్ నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకునేలా స్వేచ్ఛాయుత వాతావరణంలో నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు హక్కు వినియోగించుకొని ఎన్నికల్లో ఓటు వేయాలని అన్నారు. పట్టణ ప్రాంతంలో ఓటింగ్ శాతం పెంచేందుకు మీ తోటి వారు, కుటుంబ సభ్యులు, స్నేహితుల ను ఓటు వేసేలా పోత్సహించాలని సూచించారు. 80 సంవత్సరములు దాటిన వయో వృద్ధులకు, దివ్యాంగులకు ఇంటి వద్ద నుంచి ఓటు వేయుటకు “హోం ఓటింగ్” సౌకర్యం ఎన్నికల సంఘం కల్పిస్తున్నదని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో డా.విజయ్ కుమార్, బయోటెక్నాలజీ విభాగం హెచ్వోడీ ప్రో. అర్చన, ఎన్‌సిసికో ఆర్డినేటర్ పరమేష్, ప్రో. ఆంజనేయులు, సన్నాయుల వెంకట్ యాదవ్, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తమ్మర సాయి మందిరంలో అన్నదానం, పూజలు

కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : తమ్మర సాయి మందిరంలో అన్నదానం, పూజలు నిర్వహించారు. సాయిబాబాకు ఇష్టమైన గురువారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. బండారు ఉమ వెంకటేశ్వరరావు సహాయంతో అన్నదానం నిర్వహించినట్లు ఆలయ నిర్వాహకుడు కమతం రాంప్రసాద్ వివరించారు.

# నల్లబండగూడెం సాయి ఆలయంలో పూజలు, అన్నదానం



కోదాడ టౌన్, మేజర్‌న్యూస్ : నల్లబండగూడెం సాయి ఆలయంలో పూజలు, అన్న దానం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరైనట్లు ఆలయ చైర్మన్ నల్లపాటి నర్సింహారావు తెలిపారు. సాయినామ స్మరణతో ఆలయం మారుమ్రోగింది.

# సూది రంధ్రంలో ఇమిడిపోయే జెండా రూపకల్పన

## సూక్ష్మకళాకారుడు తమలపాకుల సైదులు ప్రతిభ





కోదాడ రూరల్, మేజర్ న్యూస్ : రిపబ్లిక్ డే సంద ర్భంగా సూది రంధ్రంలో ఇమిడిపోయే జెండాను సూక్ష్మకళాకారుడు తమల పాకుల సైదులు రూపొం దించాడు. 8 మిల్లీ మీటర్ల ఎత్తుతో జాతీయ జెండాను తయారుచేశాడు. గతంలో చాక్‌పీస్‌పై వందేమాతరం గీతాన్ని రాసినట్లు వివరించారు. గతంలో బియ్యపు గింజపై జాతీయజెండా రూపొందించినట్లు వివరించాడు.

# పాల ఉశయ్యకు నివాళులర్పించిన సిపిఎం నాయకులు



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల పట్టణ మాజీ వార్డు మెంబర్ పాల ఊశయ్య (63) అకాల మరణం పట్ల సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, మాజీ సర్పంచ్ జిట్ట నగేష్ తీవ్ర సంతాపం తెలిపారు.గురువారంనాడు పట్టణంలోని ఇందిరానగర్ కాలనీలో ఊశయ్య మృతదేహంపై పూలమాలలు వేసి ఆయన జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ తాను సర్పంచ్‌గా ఉన్న పాలకవర్గంలో ఊశయ్య వార్డు మెంబర్‌గా సేవలందించారని అన్నారు. తాపీమేస్త్రీగా కూడా పని చేసి మంచి పేరు తెచ్చుకున్నారని కొనియాడారు. ఊశయ్య కుటుంబ సభ్యులను ఓదార్చి, తమ ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు.ఊశయ్య కు బార్య, ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి పోకల దేవదాసు,బోడ శ్రీను, రైతు సంఘం నాయకులు బోడ ఊశయ్య,కుక్కల చంద్రయ్య, వివిధ ప్రజా సంఘాల నాయకులు జిట్ట రమేష్, స్వామి, కిషన్, నర్సింహా, యాదయ్య, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

# నేరేడుచర్ల హైస్కూల్‌కు మైక్ సెట్ బహుకరణ



నేరేడుచర్ల రూరల్ మేజర్‌న్యూస్: 75 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు నేరేడుచర్ల లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు పోరెడ్డి శ్రీరామ్ రెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్లకు గురువారం క్లబ్ ఆధ్వర్యంలో 11 వేల రూపాయలు వెచ్చించి మైక్ సెట్ ను బహుకరించారు. మాజీ సర్పంచ్, పాఠశాల దాత, కొనతం సత్యనారాయణ రెడ్డి చేతుల మీదుగా ప్రధానో పాధ్యాయుడు బట్టు మధుకు అందించారు. ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు మాట్లాడుతూ పేద విద్యార్థుల అభ్యున్నతిని కాంక్షిస్తూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ ప్రాంత పాఠశాలలకు అవసరమైన సదుపాయాల్ని సమకూరుస్తున్న విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు శ్రీరామ్ రెడ్డిని, నేరేడుచర్ల లయన్స్ క్లబ్ సేవలను కొనియా డారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యాక్షుడు కె.సూర్యనారాయణ రెడ్డి, ఎంజె ఎఫ్ లైన్ కట్టా శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు కొనతం ఆదిరెడ్డి, ఉపాధ్యాయులు వై.నరసకుమారి, రషీద్ ఖాన్, శౌరి, వెంకటేశ్వరరావు, అన్నపూర్ణ, నరసింహారావు, మాధవి, భవాని, రవి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# సాయి పబ్లిక్ స్కూల్‌లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



నడిగూడేం,మేజర్‌న్యూస్:మండల కేంద్రం లోని సాయి పబ్లిక్ స్కూల్ లో గురువారం విద్యార్డులకు స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు.ఈ సంధర్బంగా పాఠశాల ప్రిన్సిపల్ బుస్సా సులోచన మాట్లాడుతు సహపాఠ్యంశాలతో విద్యార్డులకు చదవు పట్ల ఆసక్తి కలుగుతుందన్నారు.విద్యార్డులు కష్ట పడి చదవి ఉన్నత లక్ష్యాలను సాధిం చాలన్నారు. కాగా చిన్నారులు అధికారుల ఉపాధ్యాయుల వేషాధారణలో అలరిం చారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు సైదులు వీరయ్య, హర్ష, లక్ష్మీ, మల్లిక, వైదేహీ,రమ్య,హనీఫా,రజియా,భాగ్య లక్ష్మీ,నాగమణి,ఉష,మల్లిక పాల్గొన్నారు.

# కబడ్డీ జట్టుకు ప్రసంసా ప్రతాలు అందజేసిన అడిషనల్ కలెక్టర్

నడిగూడేం, మేజర్‌న్యూస్ : జాతీయ ఓటర్ల దినోత్సవం సంధర్బంగా నియోజకవర్గ స్థాయిలో కబడ్డీ పోటీ ల్లొ ప్రథమ స్థానం పొంది,జిల్లా స్థాయిలొ ద్వితీయ స్థానం పొందిన నడిగూడేం కబడ్డీ జట్టు కెప్టెన్ బుర్రి శ్రీనివాస్, గోపి రెడ్డిలకు జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రియాంక ప్రశంసా పత్రాలను, నగదును అందజేసారు. ఈ కార్యక్రమంలో ఆదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఎస్పీ రాహుల్ హెగ్డే, జిల్లా జడ్జీ పాల్గోన్నారు.



# రామన్నపేట వాసికి రాష్ట్ర స్థాయిలో ఉత్తమ అవార్డు

## ఉత్తమ అవార్డు ఎంపిక పట్ల అభినందనలు



రామన్నపేట, మేజర్‌న్యూస్ : రాష్ట్రస్థాయిలో అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలలో అత్యున్నత ప్రతిభ కనబరిచిన ఫస్ట్ బెస్ట్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా వికారాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పల్వాన్ కుమార్‌కు, తెలంగాణ ప్రభుత్వ ఆరోగ్య కార్యదర్శి శ్రీమతి క్రిస్టినా, ఆరోగ్య శాఖ కమిషనర్ ఆర్.వి.కర్మన్ డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ డాక్టర్ రవీంద్రనాయక్‌లు అవార్డును గురువారం హైదరాబాద్‌లోని హొటల్ ప్లాజా బేగంపేట్‌లో అందజేశారు. రామన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన రిటైర్డ్ లెక్చరర్ బాల్తు నాగయ్య చిన్న కుమారుడైన డాక్టర్ పల్వాన్ కుమార్ రాష్ట్రస్థాయిలో ఉత్తమ అవార్డు అందుకోవడం పట్ల,పట్టణ సర్పంచ్ గోదాసు శిరీషా పృథ్వీరాజ్, ఎంపీటీసీ ఎండి రెహాన్, మిత్ర బృందం ఎండి తఖియెయోద్దీన్, ఆమంచ యాదగిరి, పుర ప్రముఖులు అభినందనలు తెలిపారు.

# సాయి ఫ్యామిలీ దాబా ప్రారంభం



కోదాడ టౌన్, మేజర్‌న్యూస్ : పట్టణంలో డేగ బాబు ఫంక్షన్ హాల్ దగ్గర సాయి ఫ్యామిలీ దాబాను జడ్పీటీసీ మందలపు కృష్ణ కుమారి శేషు ప్రారంభించారు. పీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, ముత్తవరపు పాండురంగారావు, పారా సీతయ్య, ఎర్నేని బాబు, వంగవీటి రామారావు, దాబా నిర్వాహకులు గల్లా సూర్యం, గల్లా ఫణీందర్ బాబు, గుంటుపల్లి వెంకటేశ్వరరావు, కౌన్సిలర్లు కందుల చంద్రశేఖర్, కోటేశ్వరరావు, గంధం యాదగిరి, షాబుద్దీన్, శ్రీను, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

# ఘనంగా హజరత్ మహబూబ్ సుభాని 66వ షరీఫ్ ఉత్సవాలు

చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం కురంపల్లి గ్రామంలో హజ్రత్ మైబూబ్ సుభాని 66వ ఉర్సు షరీఫ్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. వివిధ గ్రామాల ప్రజలు దర్గా లో ఉర్సు సందర్భంగా ప్రత్యేక ప్రార్థన చేశారు. మాల్ శ్రీ పగడాల కనకయ్య మెమోరియల్ ఫౌండేషన్ చైర్మన్ పగడాల ముత్తు దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దర్గా కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముత్తు మాట్లాడుతూ దర్గా అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ సందర్భంగా దర్గా పరిసరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కట్ట మహేష్ శ్రీకాంత్, యూ.విటల్, వివిధ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.



# గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## వేముల వీరేశం

## అన్ని రంగాల్లో నియోజకవర్గ అభివృద్దే నా ధ్యేయం

## పలు గ్రామాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



చిట్యాల, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండలం పెరెపల్లి, బోంగోని చెర్వు గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకి ఎమ్మెల్యే వేముల శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పేరేపల్లి గ్రామంలో 15 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం బొంగోని చెరువు గ్రామంలో ఐదు లక్షల రూపాయలతో డ్రైనేజీ, 5 లక్షల రూపాయలతో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నకిరేకల్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని సస్యశ్యామలంగా చేస్తానని అన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. గత బిఆర్ ఎస్ పాలకుల చేతుల్లో నిరాదరణకు, నిర్లక్ష్యానికి గురైన అనేక గ్రామాలని అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లాజర్, సర్పంచులు సామిడి మోహన్ రెడ్డి, అంతటి వెంకటేష్ గౌడ్, దేశ బోయిన మల్లమ్మ, జనగాం రవీందర్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాటం వెంకటేశం, నాయకులు కంచర్ల వెంకటరెడ్డి, నర్రా మోహన్ రెడ్డి, బట్టు ఐలేష్, ఏర్పుల పరమేష్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు వివిధ హోదాలో ఉన్న నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యుటిఎఫ్ మండలం నూతన కమిటీ ఎన్నిక





కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర యుటిఎఫ్ కొండమల్లేపల్లి మండలం నూతన కమిటీ ఎన్నిక గురువారం యుటిఎఫ్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు ఆధ్వర్యంలో మండల మహాసభలో ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటీ మండల అధ్యక్షునిగా గనిమళ్ళ శ్రీరాములు ఏకగ్రీవ ఎన్నిక కాక ప్రధాన కార్యదర్శిగా చేపూరి సంజీవకుమార్ నియమితులయ్యారు. ఉపాధ్యక్షులుగా మాదాసు విజయ ప్రిస్కిల్లా, గాదే జార్జి రెడ్డి, కోశాధికారిగా బొడ్డుపల్లి వెంకట్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్ అమలు చేయాలని ఉపాధ్యాయుల బదిలీలు పదవినతలు చేపట్టాలని డిమాండ్ చేశారు. నూతనంగా ఎన్నికైన మండల కమిటీ సభ్యులు మాట్లాడుతూ మండలంలో ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల కోసం నిరంతరం పోరాటం చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కొండమల్లేపల్లి మండల నోడల్ అధికారి చేరిపల్లి శ్రీనివాస్, టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర, జిల్లా మండల నాయకులు, పాల్గొన్నారు.

# డీలర్ల వారిగా ప్రతి రేషన్ దారున్ని కేవైసి చేయించాలి

## రేషన్ డీలర్లతో తహసీల్దార్ తిరుపతయ్య



డిండి,మేజర్‌న్యూస్; మండల పరదిలోని అన్ని గ్రామాల వారిగా ప్రతి రేషన్ డీలర్ విదిగా గ్రామంలోని రేషన్ సౌకర్యం పోందే వారందరిని విదిగా కేవైసి తప్పనిసరిగా చేయించాలని తహసీల్దార్ తిరుపతయ్య గురువారం డీర్లను ఆదేశించారు. ఆయన తన చాంబర్‌లో మండలంలోని రేషన్ డిలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా వారితో మాట్లాడుతు, కేవైసితో పాటు ప్రతి ఒక్క రేషన్ డీలర్ సమయ పాలన పాటించాలని, ప్రతి నేల 23వ తేదినాటికి రేషన్ బియ్యం అందించాలని అన్నారు. మండల పరదిలో ఎక్కడైన బినామి డీలర్లు పనిచేస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. రేషన్ శ్యాప్లో డీలరు మరియు డీలర్ కుటుంబికులు తప్పితే మరేవరు వుండరాదని, వున్నచో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# 30న అవిశ్వాస తీర్మానం వెల్లడి





కోదాడ, మేజర్ న్యూస్ : కోదాడ పీఏసీఎస్ చైర్మన్‌పై అవిశ్వాస సమావేశం నిర్వహించినట్లు డీసీఓ శ్రీధర్ తెలిపారు. అవిశ్వాస తీర్మానాన్ని 30న వెల్లడిస్తామన్నారు. చైర్మన్‌తో కలిపి 13 మంది డైరెక్టర్లు ఉండగా వైస్ చైర్మన్‌తో సహా 11 మంది డైరెక్టర్లు హాజరయ్యారు. హైకోర్టు తీర్పు ప్రకారం 30వ తేదీన ఫలితం వెల్లడిస్తామన్నారు. నూతన చైర్మన్‌గా ఓరుగంటి శ్రీనివాసరెడ్డిని డైరెక్టర్లంతా కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకోనున్నట్లు తెలిసింది. డైరెక్టర్లు గుండపునేని ప్రభాకర్‌రావు, శిరంశెట్టి వెంకటేశ్వర్లు, సోమపంగు పార్వతి, గుజ్జ బాబు, వి సీతారామయ్య, చంద్రమౌళి, గోబ్రా, శెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కురుమ పెల్లి ప్రీమియం సీజన్ లీగ్(3) పోటీలను ప్రారంభించిన చైర్మన్ ముత్తు

## క్రీడాకారులకు జెర్సీలు పంపిణీ

చింతపల్లి, మేజర్‌న్యూస్ : మాల్ శ్రీ పగడాల కనకయ్య మెమోరియల్ ఫౌండేషన్ తరపున కురుమ పెల్లి ప్రీమియం సీజన్ లీగ్ 3 పోటీలను ప్రారంభించిన సందర్భంగా చైర్మన్ పగడాల ముత్తు కురుమ పెల్లి గ్రామంలో క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు జెర్సీలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు విట్టల్, శ్రీకాంత్, కట్ట మహేష్, సుమారు 50 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం



మునుగోడు, మేజర్‌న్యూస్ : ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం లాంటిది అని తహసిల్దార్ యం.నరేందర్ అన్నారు. గురువారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. తప్పనిసరిగా అర్హులైన వారందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. అనంతరం నూతనంగా దరఖాస్తు చేసుకున్న ఓటర్లకు ఓటర్లు కార్డులను పంపిణీ చేశారు. ఓటు హక్కు కలిగిన సీనియర్ సిటిజెన్ల లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ నేలపట్ల నరేష్, ఆర్ఐ నాగరాజు, ఎంపీఓ సుమలత, సిడిపిఓ కవిత, జడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

***చింతపల్లి :*** 18 సంవత్సరాలు నిండినవారు ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని తహసిల్దార్ శంషుద్దీన్ అన్నారు. గురువారం చింతపల్లి మండల కేంద్రంలో తహసిల్దార్ ఆఫీస్‌లో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా విద్యార్థులు, అధికారులు ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం విద్యార్థులు వివిధ శాఖల అధికారులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఆర్ఐ యాదయ్య, రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.



***కొండమల్లేపల్లి :*** కొండమల్లేపల్లి మండల కేంద్రంలో నేషనల్ ఓటర్స్ డే సందర్భంగా 18 సంవత్సరం నిండిన ప్రతి బాల బాలికలు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని, ఇప్పటికి ఓటు నమోదు చేసుకున్న వారు కూడా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని మండల తహసీల్దార్ దివ్య రెడ్డి కోరినారు. నేషనల్ ఓటర్స్ డే సందర్భంగా విద్యార్థులచే పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తాలో ఓటు హక్కు ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని, నమోదు చేసుకోవాలని ప్రమాణం చేశారు. తాసిల్దార్ దివ్య రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, బిల్ కలెక్టర్ ప్రవీణ్, జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థులు, అంగన్‌వాడి టీచర్లు శోభ, జ్యోతి, వెంకటమ్మ, మాణిక్యమ్మ పాల్గొన్నారు.



***డిండి ;*** ఓటు హక్కును ప్రతి ఒక్కరు సాదించాలాంటే అర్హత కల్గిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేయించుకోవాలని అవగాహాన లేని వారికి అవగాహన కల్పించాలని తహసీల్దార్ తిరుపతయ్య అన్నారు. జాతీయ ఒటరు దినోత్సవం సందర్బంగా ఆయన గురువారం డిండి మండల కేంద్రంలో జాతీయ రహాదారిపై ఓటరు నమోదు పై అవగాహాన ర్యాలి నిర్వహించారు. ఈ సందర్బంగా జర్గిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు, ఓటు ప్రజాయుదమని ప్రతి ఒక్కరు ఓటులో పాల్గోనాలని, అందుకు తగిన విదంగా ప్రతి ఒక్కరు యువతను ఓటు నమోదు చేసుకునే విందంగా దాన్ని సక్రమంగా వినియోగించుకునే విదంగా ప్రోచ్చహించాలని, అవగామాన పెంచాలని కోరారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుండి పోలీస స్టేషన్ వరకు జాతీయ రహదారిపై ఓటరు ఆవగాహాన ర్యాలి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎమ్‌పిడిఓ దాన్యిల్, ఆర్.ఐ. శ్యామ్ కళాశాల, పాఠశాల విద్యార్దులు సిబ్బంది పాల్గోన్నారు.



# రైతుపై తూటా

చందంపేట, మేజర్‌న్యూస్ ః రైతాంగ ఆత్మహత్యలు నివారిస్తామని, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని హామీలిచ్చి కేంద్రంలోను, మధ్యప్రదేశ్‌లోను అందలమెక్కిన బీజేపీ ప్రభుత్వాలు అన్నదాతలపైనే తుపాకీ ఎక్కుపెట్టడం హేయమైన చర్య. ఒకవైపు కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ మరో వైపు రైతులను పిట్టలను కాల్చినట్టు కాల్చిపడేసిన పాలకుల కిరాతకాన్ని ఎంత ఖండించినా తక్కువే. మధ్యప్రదేశ్‌లో రైతులు తాము పండించిన పంటకు మద్దతు ధర కావాలని అడిగారు. ఎన్నికల ముందు బీజేపీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని మాత్రమే వారు కోరారు. రైతులపైకి పోలీసులను ఉసిగొల్పి ఆరుగురిని పొట్టనబెట్టుకోవడం దుర్మార్గం. సమస్యను చర్చల ద్వారా పరిష్కరించుకోవడం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏ ప్రభుత్వమైనా నిర్వర్తించాల్సిన కనీస బాధ్యత. దీనిని విస్మరించి నిరంకుశంగా అణచివేయాలని చూడడం అప్రజాస్వామికం. మధ్యప్రదేశ్‌లో మొదట ఒక జిల్లాలో ప్రారంభమైన రైతుల ఆందోళన క్రమంగా రాష్ట్రంలోని మిగతా అన్ని జిల్లాలకు విస్తరించింది. మందసోర్, పిప్లియామండీ ప్రాంతాల్లో ప్రభుత్వం తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించి రైతుల పోరాటాన్ని అణచివేయాలని చూసింది. ఈ పాపంలో శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వానికీ వాటా వుంది. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేండ్లు గడిచినా రైతాంగాన్ని ఆదుకునేందుకు ఎలాంటి చర్య తీసుకోలేదు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదు. నయా ఉదారవాద విధానాలతో ఇప్పటికే సంక్షుభితంగా మారిన వ్యవసాయరంగం మోడీ ప్రభుత్వ నిర్వాకం వల్ల మరింత తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడింది. మధ్యప్రదేశ్‌లో కాల్పులు దీనికి పరాకాష్ట. కేవలం ఒక్క మధ్యప్రదేశ్‌లోనే కాదు, బీజేపీ పాలిత రాష్ట్రాల్లోను, దాని మిత్రపక్షాలు అధికారంలో వున్న రాష్ట్రాల్లోను రైతు వ్యతిరేక విధానాలు ఉధృతంగా అమలవుతున్నాయి. మొత్తం రైతు ఆత్మహత్యల్లో 60శాతం దాకా ఈ రాష్ట్రాల్లోనే చోటు చేసుకున్నాయని అధికారిక గణాంకాలే వెల్లడిస్తున్నాయి. మొదట గుజరాత్ రైతాంగం వీధుల్లోకి వచ్చింది. నేడు మహారాష్ట్రలో రైతాంగ పోరాటాలు ఉధృతంగా సాగుతున్నాయి. ఒక రకంగా చెప్పాలంటే ఈనాడు బీజేపీ ప్రభుత్వ విధానాలపై ఈ దేశ రైతాంగం తిరుగుబాటు చేస్తోంది. మధ్యప్రదేశ్‌లో రైతాంగ పోరాటం, మహారాష్ట్రలో రైతులు వారం రోజుల పాటు నిర్వహించిన సమ్మె, రాష్ట్ర బంద్ అసాధారణమైనది. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర అనే కాదు, మిగతా రాష్ట్రాల్లోనూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై రైతాంగంలో ఆగ్రహం రగుల్కొంటోంది. చత్తీస్‌ఘడ్, హర్యానా, జార్ఖండ్‌ల్లో రైతాంగ పోరాటాలు సాగుతున్నాయి. రైతుల పోరాటానికి బాసటగా నిలవాలని సామాజిక కార్యకర్త అన్నా హజారేను రైతు సంఘాలు కోరగా ఆయన అందుకు నిరాకరించారు. ఇది ఆయన సంకుచిత ధోరణికి నిదర్శనం. ఎఐకెఎస్, ఇతర రైతు సంఘాల ఆధ్వర్యాన మహారాష్ట్ర రైతులు పట్టుదలతో పోరాడుతున్నారు. రైతులు తమ నిరసనలో భాగంగా వ్యవసాయోత్పత్తులను పట్టణాలకు సరఫరా చేయడానికి నిరాకరిస్తున్నారు. వాటిని రోడ్లపై పారబోస్తున్నారు. మహారాష్ట్రలోని ఫడ్నవీస్ ప్రభుత్వం రైతులతో చర్చించి సామరస్యంగా దీనిని పరిష్కరించుకోవడానికి బదులు ఈ ఉద్యమాన్ని అణచివేయాలని చూడడం అవివేకం. తమిళనాడులో 140ఏండ్లలోనే అతి పెద్దకరువు గత సంవత్సరం చోటు చేసుకుంది. ఈ కరువు బారిన పడి ఇప్పటివరకు 400మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విపత్కర పరిస్థితినుంచి తమిళనాడును ఆదుకునేందుకు 40వేల కోట్ల ప్యాకేజీ కావాలని తమిళనాడు రైతులు నలభై రోజులకుపైగా ఆందోళన నిర్వహించారు. రాజధాని ఢిల్లీలో దిక్కులు పిక్కటిల్లేలా నినదించారు. రైతులు ఎంత ఘోషించినా రుణమాఫీ చేసే ప్రసక్తే లేదని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ తెగేసి చెప్పారు. కరువుతో అల్లాడుతున్న తమిళనాడుకు ఇంతవరకు పైసా కూడా సాయం చేయలేదు. పైగా సుప్రీం కోర్టులో దీనిపై కేంద్రం తన వాదన వినిపిస్తూ తమిళనాడులో రైతులెవరూ ఆత్మహత్య చేసుకోలేదని చెప్పింది. ఇది తమిళప్రజలతో క్రూర పరిహాసమాడటమే. రైతులను ఉద్ధరించేందుకే తెచ్చానని ఘనంగా చెప్పుకున్న ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన రైతులకు అక్కరకు రాలేదు. కానీ కార్పొరేట్ బహుళజాతి కంపెనీలకు దండిగా కాసులపంట పండించింది. ఫసల్ బీమా యోజన కింద 2016-17లో ప్రయివేట్ బీమా కంపెనీలు ప్రీమియం రూపంలో రైతుల నుంచి 21,500 కోట్లు దండుకున్నాయి. గత ఖరీఫ్ సీజన్‌లో రైతులు పరిహారం కింద 4,270 కోట్లు క్లెయిమ్ చేయగా, 714 కోట్లు మాత్రమే ఇచ్చాయి. దీనిని బట్టి ఈ ఫసల్ బీమా యోజన ఎవరికోసం ఉద్దేశించిందో ఇట్టే అర్థమవుతోంది. వ్యవసాయరంగంలోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆహ్వానించడం, మేడ్ ఈజీ బిజినెస్ వంటి విధానాల ద్వారా మోడీ సర్కార్ ఈ రంగాన్ని మరింత సంక్షోభంలోకి నెడుతున్నది. దీనికి వ్యతిరేకంగా గ్రామీణ పేదలు, రైతులు, వ్యవసాయ కూలీలు, ఆదివాసీలు సమైక్య పోరాటాలను ఉధృతం చేయడం ఒక్కటే మార్గం.

# వివక్ష లేని సమాజం కోసం

నాంపల్లి, మేజర్‌న్యూస్ ః సమాజంపై అవగాహన ఎందరికో ఉండొచ్చు... మార్చాలనే తపన కొందరికే ఉంటుంది. అలా తపించే వారిలో ప్రొఫెసర్ లక్ష్మి ఒకరు. సమానత్వం, వివక్ష లేని మరో సమాజం కోసం నిరంతరం పోరాడుతున్నారు. విద్యార్థి దశ నుంచే హ్యూమనిస్టుగా, యాక్టివిస్టుగా స్త్రీ సమానత్వం కోసం గొంతు విప్పారు. ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీకి మొదటి మహిళా ప్రిన్సిపల్‌గా చరిత్ర సృష్టించారు. రిటైర్‌మెంట్ తర్వాత కూడా స్త్రీ సమస్యలపై తన పోరాటం ఆపలేదు. ముఖ్యంగా ఇటీవల రాష్ట్రంలో పెట్రేగుతున్న కుల దురహంకార హత్యలకు వ్యతిరేకంగా తన గొంతు విప్పుతున్న ఆమెతో మానవి సంభాషణ...

ఇటీవల మన రాష్ట్రంలో కులదురహంకార హత్యలు బాగా జరుగుతు న్నాయి. వీటికి కారణం ఏమిటి?

ఇవి గతంలో కూడా ఉన్నాయి. అయితే బయటకు వచ్చే వాటి సంఖ్య చాలా తక్కువ. ఇప్పుడు మీడియా పెరిగిపోవడం వల్ల బయటకు ఎక్కువగా వస్తున్నాయి. కులం, మతం, మూఢనమ్మకాలు, సంప్రదాయాలు, ఇలా వీటన్నింటి వల్ల తల్లిదండ్రులు, కులపెద్దలు పిల్లల ఇష్టాలను అంగీకరించడం లేదు. రోజురోజుకు సమాజంలో కుల సమస్య పెరిగిపోతుంది. అందుకే ఈ హత్యలు జరుగుతున్నాయి.

ఈ వివాహాల వల్ల అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యలు?

మొదట తల్లిదండ్రులు ఆమె ప్రేమను అంగీకరించరు. ఇంట్లో వాళ్ళ ఇష్టాన్ని కాదని పెండ్లి చేసుకుంటే ఇల్లు వదిలి వెళ్ళిపోవాలి. సమాజం కూడా అమ్మాయి నిర్ణయాన్ని స్వాగతించదు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక్కరికైనా ఉద్యోగం లేకపోతే బతకడం కష్టం. ఆర్థిక ఇబ్బందులు వస్తాయి. ఈ ప్రభావం అమ్మాయిలపైనే ఎక్కువగా ఉంటుంది.

అసలు తమ జీవిత భాగస్వామిని ఎంచుకునే అవకాశం అమ్మాయిలకు ఎంత వరకు ఉందంటారు?

ఈ పితృాఎస్వామ్య సమాజంలో ఆడపిల్లతో పాటే ఆంక్షలు, కట్టుబాట్లు కూడా పుడతాయి. ఎలాంటి బట్టలు వేసుకోవాలి?, ఎలా మాట్లాడాలి?, ఏం తినాలి?, ఎంత తినాలి? వరకు అన్నీ ఆంక్షలే. పెండ్లి సంబంధం వస్తే 'ఈ అబ్బాయి నాకు ఇష్టం లేదు' అని అంటే 'నోరుమూసుకో ఇంకెవరికీ చెప్పకు, నీ చెల్లెళ్ళకు పెండ్లి కాదు' అంటారు. రాజ్యాంగం ప్రకారం వివాహానికి సంబంధించి సమ్మతి హక్కు అమ్మాయికి ఉంది. కానీ దాన్ని ఎవ్వరూ పట్టించుకోరు. అమ్మాయికి జీవిత భాగస్వామిని ఎంచుకునే హక్కు, భావప్రకటనా స్వేచ్ఛ కల్పించాలి.

తల్లి ఇంటి పేరు, కులం పెట్టుకోవడంలో ఎన్నో ఆటంకాలు ఉన్నాయి. దీని గురించి మీరేమంటారు?

ఏ బిడ్డకైనా తల్లి ఒక వాస్తవం, తండ్రి ఓ నమ్మకం. తొమ్మిది నెలలు మోసిన తల్లి కులం బిడ్డకు వర్తించదంటారు. ఇది సరైనది కాదు. గతంలో స్కూల్లో తండ్రిపేరే అడిగేవారు. కానీ మహిళా ఉద్యమాల ఫలితంగా తల్లిపేరు కూడా చేర్చు కోగ లిగాం. అలాగే ఓ కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం పిల్లలు తల్లిదండ్రుల కులాల్లో తమకు ఇష్టమైన ఏ కులాన్నైనా పెట్టుకోవచ్చు.

మొదటి నుంచి మానవీయ విలువలతో పెరిగారు. మీ బాల్యం ఎలా గడిచింది?

మాది మిర్యాలగూడ. అక్కడే పుట్టి, పెరిగాను. అమ్మ విరాటమ్మ, నాన్న రామచంద్రయ్య. ఇద్దరూ వ్యవసాయం చేస్తారు. అమ్మ చాలా కష్టపడేది.

మా ఇంట్లో అన్ని కులాల వారినీ సమానంగా చూసేవారు. మేము ఎనిమిది మంది సంతానం. మా అమ్మ చదువు కోలేదు. నాన్న కొద్దిగా చదువుకు న్నారు. కానీ.. సామాజిక అవగాహనతో మమ్మల్ని చదివించారు. అయితే పదో తరగతి పూర్తి కాగానే ఆడపిల్లకు పెండ్లి చేయాలి అని భావించే పల్లెటూరు మాది. నాకూ అలాగే చేయాలనుకున్నారు. అయితే నేను ఒప్పుకోలేదు. స్కూల్ టాపర్ కావడంతో అన్నయ్యలు సపోర్ట్ ఇచ్చి ఇంటర్‌లో చేర్చారు. తర్వాత ఖమ్మంలో మా అన్నయ్య ఇంట్లో ఉండి అక్కడే డిగ్రీ చేశాను. మళ్ళీ ఇంటికి వెళితే పెండ్లి చేస్తారని అటునుంచి అటే స్నేహితులతో కలిసి హైదరాబాద్ వెళ్ళి పీజీకి ఎన్‌ట్రన్స్ రాశాను. మా ఊరి నుంచి ఎంట్రన్స్ రాసిన వారిలో యూనివర్సిటీలో సీటు వచ్చింది నాకొక్కదానికే. దాంతో ఊళ్ళో అందరూ మెచ్చుకున్నారు. దాంతో అమ్మానాన్నలు గర్వపడ్డారు. నేను ధైర్యం చేసి ఇంటికి వెళ్ళి డబ్బులు తెచ్చుకుని పీజీ పొలిటికల్ సైన్స్‌లో చేరాను. అలా మా కుటుంబంలో ఉన్నత విద్యను చదవిన మొదటి ఆడపిల్లను నేనే.

టీచింగ్‌వైపుకు ఎందుకు వచ్చారు?

పీజీ పూర్తి చేసిన తర్వాత బ్యాంక్ ఉద్యోగం కూడా వచ్చింది. కానీ ఆ టేబుల్ వర్క్ చేయడానికి మనసు అంగీకరించలేదు. ఎమ్‌ఫిల్‌లో చేరాను. తర్వాత 'మహిళా నాయకత్వం' అనే అంశంపై పీహెచ్‌డీ చేశాను. ఎప్పటికైనా అవినీతి ఉండని జాబ్ చేయా లనుకున్నాను. అప్పట్లో అలాంటి జాబ్ టీచింగ్. దాంతో ఇక టీచింగ్ చేయాలని నిర్ణయించుకున్నాను. ఈ వృాఎత్తిలోకి వచ్చిన తర్వాత యంగ్ టీచర్, బెస్ట్ టీచర్ అవార్డు తీసుకున్నాను. 2002లో ప్రొఫెసర్‌గా, తర్వాత ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపల్‌గా బాధ్యతలు నిర్వహించాను.

మరి యాక్టివిస్టుగా ఎలా మారారు?

విద్యార్థినిగా లేడిస్ హాస్టల్ వార్డెన్‌గా బాధ్యతలు చూసేదాన్ని. అక్కడే అనేక విద్యార్థి సంఘాలతో పరిచయాలు ఏర్పడ్డాయి. మా హాస్టల్లో పని చేసే వర్కర్లు ఉండే బస్తీలకు వెళ్ళి వాళ్ళకు అక్షరాలు నేర్పించేవాళ్ళం. యూనివర్సిటీలో ఏ అన్యాయం జరిగినా వ్యతిరేకించేవాళ్ళం. సమస్య పరిష్కారమయ్యే వరకు పోరాటం చేసేవాళ్ళం. జెండర్ సమస్యపై, సేవ్ గర్ల్ చైల్డ్ లాంటి ఎన్నో కార్యక్రమాలు చేశాం. ఉమెన్స్ స్టడీ సెంటర్ డైరెక్టర్‌గా మరెన్నో కార్యక్రమాలు చేశాం. ముఖ్యంగా అమ్మాయిలకు లీగల్, సోషల్ కౌన్సెలింగ్ ఇచ్చేవాళ్ళం.

మీదీ కులాంతర వివాహమే కదా, ఏమైనా సమస్యలు ఎదుర్కొన్నారా?

సమస్యలేమీ లేవు. మా వారి పేరు శివాజీ. ఆయన నాతో పాటు పీహెచ్‌డీలో చేశారు. దండలు కూడా మార్చుకోకుండా రిజిష్టర్ ఆఫీస్‌కు వెళ్ళి సంతకాలు పెట్టి వచ్చేశాం. పెద్దలు మాత్రం రిసెప్షన్ ఏర్పాటు చేశారు. ఆయనా లెక్చరర్‌గా చేసేవారు. అది మానేసి ప్రస్తుతం 'సర్వ్' అనే సోషల్ ఆర్గనైజేషన్‌లో పని చేస్తున్నారు. గ్రామాల్లో దళితులు, చెంచుల అభివృాఎద్ధి కోసం కృాఎషి చేస్తున్నారు. మాకు ట్రిపులెట్ బేబీస్. ముగ్గురు బాబులు. ప్రస్తుతం ఇంటర్ పూర్తి చేసి పై చదువులకు సిద్ధంగా ఉన్నారు.

ఇన్ని బాధ్యతలు నిర్వర్తించారు. మీరెప్పుడైనా జెండర్ సమస్యను ఎదుర్కొన్నారా?

నేను స్ట్రాంగ్. అందుకే నా జోలికి ఎవ్వరూ రారు. అయితే యూనివర్సిటీలో జెండర్ సమస్యలు చాలా ఉన్నాయి. వీటిపై కచ్చితంగా పని చేసేవాళ్ళం. ఇప్పటికీ చేస్తున్నాం.

సరైన గైడెన్స్ ఇస్తే...

మహిళలు ఓ వ్యక్తిత్వంతో పెరగాలి. చదువుకోవాలి. స్వతంత్రంగా బతికే హక్కు ఉంది అని నమ్మాలి. నీ శరీరంపై నీకు హక్కు ఉండాలి. తనలో ఉన్న శక్తిని గుర్తించాలి. నేను ఆడపిల్లను అనే భావనను పక్కన పెట్టాలి. శారీరకంగా, మానసికంగా స్ట్రాంగ్‌గా ఉండాలి. నా కెరీర్‌లో ఎంతో మంది విద్యార్థులను చూశాను. యువతకు సరైన గైడెన్స్ ఇస్తే మంచి దారిలో వెళతారు. నా దృాఎష్టిలో టీచర్ అంటే పుస్తకాల్లో ఉండేది నాలుగ్గోడల మధ్య చెప్పడం కాదు, సమాజం గురించి, జీవితం గురించి నేర్పాలి. ఉపాధ్యాయులు ఇలా చేయగలిగితే ప్రతి అమ్మాయి, అబ్బాయి ఆణిముత్యాల్లా తయారవుతారు.

ప్రత్యేక చట్టం కావాలి.

# అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం కార్యాలయం నిర్మాణానికి ఆర్థికంగా సహకరించాలి

• వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు



దోమ మేజర్ న్యూస్ (జనవరి 25)ః అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం ఆల్ ఇండియా బిల్డింగ్ నిర్మాణం ఢిల్లీలో నిర్మించడానికి ప్రజల నుండి నిధులు సేకరించడానికి నేడు వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో దిర్సంపల్లి గ్రామంలో ఇంటింటికి తిరిగి బిల్డింగ్ నిర్మాణ మాస్ ఫండ్ క్యాంపియన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వ్యవసాయ రంగంలో నిరంతరం శ్రమించి దేశానికి అన్నం పెడుతున్న శ్రమజీవుల సంఘం వ్యవసాయ కార్మిక సంఘం అని అన్నారు. రెక్కడితే గాని డొక్కాడని శ్రమజీవులు, ఎలాంటి ఆస్తుపాస్తులు లేని శ్రమజీవులు, శ్రమనే వీరి ఆస్తి, సమాజంలో వీరి సంఖ్య ఎక్కువ వీరు దళితులు,గిరిజనులు, బలహీన వర్గాలు మైనార్టీలు, మహిళలు వీరి ఓట్ల పైనే ఆధారపడి పాలకవర్గాలు రాజకీయాలు నడుపుతుంటారు.

ప్రశ్నించని మట్టి మనుషులు భూమికి, విద్యా-వైద్యం సంపదకు దూరం చేసి సంక్షేమ పథకాలపై ఆధారపడి జీవించే పరాన్న జీవులుగా పాలకులు వీరిని ఉంచుతారు. ఇలాంటి మట్టి మనుషుల, శ్రమజీవుల మౌలిక హక్కుల కోసం నిరంతరంగా తప్పించి పనిచేస్తున్న సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం అలాంటి సంఘం అలిండియా కార్యాలయం నిర్మాణంకు ప్రజలు శ్రమజీవులు అందరూ చేదోడువాదోడుగా నిలిచి చెయ్యి చెయ్యి కలిపి ఆర్థికంగా సహకరించి కార్యాలయ నిర్మాణానికి తోడ్పాటు అందించాలని సంఘం విజ్ఞప్తి చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం వెంకటయ్య. మండల అధ్యక్ష కార్యదర్శులు సత్తయ్య రఘురాం, సత్యయ్య, మహిపాల్ రెడ్డి,చెన్నారెడ్డి, మొగులయ్య,శేఖర్, కృష్ణ, సాయిబాబు, జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సిఈఐఆర్ ద్వారా పోయిన ఫోన్‌లు రికవరీ




ఫోన్‌లను అందజేస్తున్న ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్.

బషీరాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 25)ః బషీరాబాద్ మండల పరిధిలోని పోలీస్ స్టేషన్లో గురువారం నాడు బషీరాబాద్ మండల పరిధిలో పోగొట్టుకున్న మూడు సెల్ఫోన్లను ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్ సి.ఈ.ఐ.ఆర్ అప్లికేషన్ ద్వారా పట్టుకొని సంబంధిత వ్యక్తులకు అందించారు. గంగారం గ్రామానికి చెందిన రంగారెడ్డి, మొబైల్ ఫోన్, దామరచెడు గ్రామానికి చెందిన వడ్ల అనిల్ మొబైల్ ఫోను, జీవన్గి గ్రామానికి చెందిన ఎనుముల బాలు మొబైల్ ఫోనులు గతంలో వారు వివిధ సమయాలలో వేరువేరు ప్రదేశాలలో ఫోన్‌లను పోగొట్టుకున్నారు. ఈ వీరు బషీరాబాద్ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా సీఈఐఆర్ అప్లికేషన్ ఉపయోగించి అట్టి ఫోన్లను రికవరి చేసి వ్యక్తులకు అందించారు. బషీరాబాద్ మండల ప్రజలు ఎవరైనా మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నచో పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయాలని తెలిపారు.

# ఐదేళ్ల పూర్తి కాలం సంతృప్తి నిచ్చింది

## పంచాయతీ సాధారణ సమావేశంలో సర్పంచ్ కె. రాజిరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్ రాజిరెడ్డి.

దోమ,మేజర్ న్యూస్ (జనవరి 25)ః పంచాయతీకి రావాల్సిన పలు గ్రాంట్స్ పూర్తి స్థాయిలో అందక పోయిన పాలనా పరంగా ఎలాంటి చిన్న సమస్యలు కూడా తలెత్త కుండ ఐదేళ్లు పూర్తి చేసుకుంటున్నందుకు సంతోషంగా ఉందని దోమ సర్పంచ్ కె.రాజిరెడ్డి అన్నారు గురువారం గ్రామంచాయతీ నేల వారి సాధారణ సమావేశంలో బాగంగా తన అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాలకవర్గం తో కలిసి గ్రామ అభివృద్ధి రోజు వారిగా ప్రజలకు అందించే సేవల పై చర్చించారు. ఈ సందర్బంగా ఉప సర్పంచ్ గోపాల్ గౌడ్, గ్రంథాలయ డైరెక్టర్ యాదయ్యా గౌడ్,లతో పాటూ పలువురు సభ్యులు అయా వార్డుల్లో మిగిలిపోయిన పనులకు సంబందించి ప్రతిపాదించారు ఐదేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా పాలక వర్గం కు ప్రత్యేక వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయాలని సభ్యులు సూచించడం తో సమయం చూసి నిర్ణయించండి అని సర్పంచ్ కె రాజిరెడ్డి పంచాయతీ కార్యదర్శి చంద్ర శేఖర్‌కుకి సూచించారు రోజు గ్రామ ప్రజలకు సరి పడ తాగు నీరు చౌరస్తాల్లో హైమస్ లైట్స్ గ్రామం అంత విధీదీపాలు ఏర్పాటు చేసి వాటి స్థానాల్లో కొత్తయి ఎప్పటికప్పుడు ఏర్పాటు చేయడం చెత్త సేకరణ మురుగు కాల్వల నిర్వహణ వంటి పనులు సకాలంలో జరగడం వంటి పనులు చేపట్టడంలో శ్రద్ధ తీసుకొనిఅందరి సహకారంతో పని చేసాము అని సర్పంచ్ కె.రాజిరెడ్డి అభిప్రాయపడ్డారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు విలువైంది

## కేవీబీవీ ప్రత్యేక అధికారిని దేవి కిషన్



అవగాహన కల్పిస్తున్న దేవి కిషన్

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 25)ః ప్రజాస్వామ్యంలో ఓటు చాలా విలువైనదని ప్రతి ఒక్క ఓటరు దానిపైన అవగాహన కలిగి ఉండాలని కేజీబీవీ ప్రత్యేక అధికారిని దేవి కిషన్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కేజీబీవీలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... అర్హత కలిగిన ప్రతి ఒక్కరు ఓటర్ గా నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య రాజ్యంలో ఓటు వజ్రాయుధం వంటిదని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ నగరంలో బూత్ లెవెల్ ఏజెంట్ సమావేశానికి తరలిన కాంగ్రెస్ నాయకులు



యాలాల్, మేజర్‌న్యూస్ (జనవరి 25)ః హైదరాబాద్ నగరంలో జరిగిన కాంగ్రెస్ బూత్ లెవెల్ ఏజెంట్స్ సమావేశానికి మండల నాయకులు తరలి వెళ్లారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంతో పాటు రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కార్యాచరణపై సమావేశంలో చర్చించినట్లు కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం తాండూరు నుండి పాదయాత్ర చేస్తున్న ఆవుటి శ్రీశైలంకు సంఘీభావం ప్రకటించి న కాంగ్రెస్ నాయకులు తెలంగాణ ఉద్యమకారులకు సముచిత స్థానంతో పాటు నామినేటెడ్ పోస్టులు, ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని కోరు తూ తెలంగాణ ఉద్యమకారుడు శ్రీశైలం తాండూరు నుంచి హైదరాబాద్ వరకు పాదయాత్ర చేస్తున్నాడు. ఈ క్రమంలో చేవెళ్ల సమీపంలో శ్రీశైలం పాదయాత్రకు కాంగ్రెస్ నాయకులు మద్దతు తెలిపారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉద్యమకారు లకు తగిన న్యాయం జరగలేదనికాంగ్రెస్ ప్రభుత్వం తమకు తగిన న్యాయం చేస్తు ందనే నమ్మకం ఉందన్నారు. ఈ సమావేశానికి,యాలాల మండలంలోని వివిధ గ్రామల ముఖ్య నాయకులు తరలి వెళ్ళిన వారిలో కో ఆప్షన్ జిల్లా అధ్యక్షులు అక్బర్ బాబ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు హన్మంత్ ముదిరాజ్, దేవనూర్ నరేందర్, మైనద్దీన్, నాగయ్య శేఖర్, అహ్మద్, చందు తదితరులు ఉన్నారు.



# యువత స్వయం ఉపాధి రంగాలలో రాణించాలి

## - ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి



బేకరిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జనవరి 25) : ప్రజల అవసరతలకు అనుగు ణంగా యువత స్వాయం ఉపాధి రంగాలలో రాణించాలని మాజీ మంత్రి, మేడ్చ ల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి నారపల్లిలోని కొర్రెముల రోడ్డులో మోర శ్రీకాంత్ రెడ్డి ఏర్పాటు చేసిన సన్నీ సైడ్ బేకరినీ గురువారం మున్సిపాలిటీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డిలతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ వ్యాపారంలో దినదిన అభివృద్ధి సాధించాలని కోరారు. ఈ కార్యక్రమం లో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, చౌదరిగూడ సర్పంచ్ భైరు రమాదేవి రాములు గౌడ్, ఎంపీటీసీ పులకంటి భాస్కర్ రెడ్డి, కొర్రెముల సర్పంచ్ ఓరుగంటి వెంకటేష్ గౌడ్, స్థానిక కౌన్సిలర్ సుర్వి రవీందర్ గౌడ్, ఉపసర్పంచ్ కుర్రి మహేందర్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి, వెంకట సాయి నగర్ ఏకో ఫ్రెండ్లీ టౌన్‌షిప్ ఫేస్ వన్ కాలనీ అధ్యక్షుడు గుర్రాల పార్థివ రెడ్డి, వార్డు సభ్యులు మంద స్వామి, మంచాల సుధాకర్, నాయకులు భైరు రాములు గౌడ్, బండ్లగూడ నగేష్ గౌడ్, శేఖర్ రెడ్డి, పాలడుగు సందీప్ రెడ్డి, ఎనుతుల నాగేష్, ఆజ్మీర్ మాల్యా, నాగార్జున రెడ్డి, వెంకటేశ్వర్లు, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఓటు మన ప్రాథమిక హక్కు

## దోమ ఉప తహసీల్దార్ నర్సిములు



దోమ, మేజర్ న్యూస్ (జనవరి 25)ః ఓటు మన ప్రాథమిక హక్కు అని దోమ మండలఉప తహసీల్దార్ నర్సిములు ఒక ప్రకటనలో అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో సీనియర్ ఓటర్లకు షాలువాలు కప్పి పూల మాలలతో సన్మానించారు.ఈ సందర్భంగా నర్సిములు మాట్లాడుతూ ప్రజాస్వామ్యం మనకిచ్చిన వజ్రాయుధమని,ఓటు నమోదు చేసుకోని ఓటు వేయడం మనందరి నైతిక బాధ్యతని,ఓటు హక్కును సంక్రమంగా వినియోగించుకుని దేశ సమగ్రాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సుదర్శన్, కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి ఈడిగి రమేష్ గౌడ్, పిఏసిఎస్ డైరెక్టర్ జాకటి వెంకటయ్య, ఉఫాధ్యాయులు, అ ంగన్ వాడి టీచర్స్, ఓటర్లు, విద్యార్థులు, తహసీల్దార్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### యువ టీం ఆధ్వర్యంలో

### 240 మంది పదవ తరగతి విద్యార్థులకు

# కలెక్టర్ చేతుల మీదుగా స్టడీ మెటీరియల్ పంపిణీ



యాదాద్రి భువనగిరి, మేజర్‌న్యూస్ః భువనగిరి పట్టణంలోని 5 ప్రభుత్వ పాఠశాలలో (గంజ్,బాగాయత్, బీచ్ మోహల్లా, గర్ల్స్, జూ కాలేజీ హై స్కూల్) చదువుతున్న 240 మంది పదవ తరగతి విద్యార్థులకు యువ టీం సమకూర్చిన 1.6 లక్షల రూపాలయ విలువైన స్టడీ మెటీరియల్ గురువారం యాదాద్రి జిల్లా కలెక్టర్ జెండగే హనుమంత్ కొండిబ చేతుల మీదుగా పంపిణీ చేశారు. యువ టీం కన్వీనర్ సూదగాని రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి నారాయణరెడ్డి, కుంభం కీర్తిరెడ్డి, యువ టీం సభ్యులు పచ్చిమట్ల రాజు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, యువ టీం ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో బలోపేతానికి కృషి చేస్తున్నామని, పేద విద్యార్థులకు అన్ని విధాలా చేయూత ఇస్తున్నామని గత 7 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం దాదాపు 200-220 మంది పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ఇస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ ఫలితాలు రాబట్టామని తెలిపారు. 2009 నుండి యువ టీం ఆధ్వర్యంలో చేపట్టిన సేవా కార్యక్రమాల గురించి వివరించారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలకు దీటుగా మార్చడానికి కృషి చేస్తామని తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరి, తమ వంతు సమాజ సేవ చేయాలని కోరారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లో ఉందని అన్నారు. విద్యార్థులకు చదువు విలువ గురించి తెలిపారు. డిఇఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థుల కోసం యువ టీం చేస్తున్న కార్యక్రమాలు ఎంతో అభినందనీయమని తెలిపారు. ఈ సంవత్సరం పట్టణంలో మంచి ఫలితాలు సాధించాలని కోరారు. కుంభం కీర్తి రెడ్డి మాట్లాడుతూ యువ టీం చేస్తున్న సేవా కార్యక్రమాలు తెలుసుకొని వారిని అభినందించడానికి వచ్చానని, పేద విద్యార్థుల కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి జిల్లా జిటిఎ అధ్యక్షుడు పాశం కృష్ణమూర్తి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, యువటీం సభ్యులు కరిపే సురేష్, అన్ను కిషోర్, పొత్నక్ సన్ని, సూదగాని హరీష్, కుసుమ సాయితేజ, పట్నం ప్రణయ్, మాదాసు ఋత్విక్, తదితరులు పాల్గొన్నారు.

# భగీరథ పైప్ లైన్ లీక్

### వృధాగా పోతున్న త్రాగునీరు

చిలుకూరు, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో గత కొన్ని రోజుల నుండి మిషన్ భగీరథ పైపు పగిలి ఆర్ యన్ ఆర్ కాలనీకి వెళ్లే నీరు వృధాగా పోతున్న పట్టించుకునె వారు కరువయ్యారు. రాష్ట్రంలోని ప్రతి ఇంటికి మంచి నీటిని అందించాలనె ఉద్దేశంతో గత ప్రభుత్వం తెలంగాణలో మిషన్ భగీరథ పథకాన్ని ప్రారంభించింది. దీని కోసం గత ప్రభుత్వం కోట్ల రూపాయలను వెచ్చించింది. ప్రజల త్రాగు నీరు కోసం ఇంత ఖర్చు చేసినా సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ప్రజాధనం వృధాగా మారుతుంది. ఇలాంటి ఘటనే తాజాగా మండల కేంద్రంలో వెలుగులోకి వచ్చింది. మండల కేంద్రంలోని పాత పోలీసు స్టేషన్ సమీపంలో ఆర్ యన్ ఆర్ కాలనీకి వెళ్లే రహదారి ప్రక్కన చోటు చేసుకుంది. మిషన్ భగీరథ పైప్ లైన్ పగిలి నీరు వృధాగా పోతూ పంట కాలువలను తలపించేలా నీరు ప్రవహిస్తున్నది, నీటిని చూస్తూ ఉన్నవారే తప్ప నీరు వృధాగా పోకుండా ఆపేవారు లేకుండా పోయారు. ఇంతగా నీరు వృధాగా పోతున్న అధికారులు మాత్రం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



# వెలిమినేడు పీఏసీఎస్ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తాను

### వేముల వీరేశం



చిట్యాల, మేజర్‌న్యూస్ : వెలిమినేడు సహకార సంఘాన్ని మరింత అభివృద్ధి చేస్తానని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. వెలిమినేడు పిఎసిఎస్ చైర్మన్‌గా ఏనుగు రఘుమారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికై గురువారం చైర్మన్ ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా సహకార అధికారి కిరణ్ కుమార్ చైర్మన్‌తో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ చిన్న వయసులోనే పిఎసిఎస్ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం అభినందనీయమని అన్నారు. రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ రైతులకు సమస్యలు రాకుండా ఎరువులను అందిస్తూ సహకార సంఘాన్ని జిల్లాలోనే ఉత్తమ సహకార సంఘంగా అభివృద్ధి చెందేలా చేయాలని తెలిపారు. సహకార సంఘం అభివృద్ధికి తన సహకారం ఎప్పుడూ ఉంటుందని ఎరువుల నిల్వకు గోదాం నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిఒ కిరణ్ కుమార్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ డైరెక్టర్ పిషాటి భీష్మారెడ్డి, సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మీ నరసింహ, ఏఎంసీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, డైరెక్టర్లు, సర్పంచులు, ఎంపిటిసిలు వివిధ హెూదాలను నాయకులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలి

### ఎస్ఐ ఇరుగు రవికుమార్

### రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమం నిర్వహించిన గ్రీన్ గ్రోవ్ స్కూల్ విద్యార్థులు




చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండల కేంద్రంలో ఉన్న గ్రీన్ గ్రోవ్ పాఠశాల విద్యార్థులు రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమంలో భాగంగా రోడ్డుపై భారీ ర్యాలీ నిర్వహించారు ర్యాలీ అనంతరం వాహనదారులకు భద్రతా నియమావళి పై విద్యార్థులు రోడ్డు నియమాలు పాటించకపోతే ఎటువంటి ప్రమాదాలు ఎదురవుతాయో వాటి నుండి ఎలా కాపాడుకోవాలో పలు సూచనలను చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చిట్యాల ఎస్ఐ ఇరుగు రవి పాల్గొన్నారు. ఇందులో భాగంగా విద్యార్థులను ఉద్దేశించి ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థి దశలోని రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని భవిష్యత్తులో ప్రతి ఒక్కరు రోడ్డు ప్రమాదాలను జరగకుండా రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలని ఇటువంటి కార్యక్రమం విద్యార్థులు చేయడం చాలా అభినందించవలసిన విషయమని ప్రతి విద్యార్థి రోడ్డు ప్రమాదాలు జరగకుండా తమ వంతు అవగాహన సూచనలను తల్లిదండ్రులకు, చుట్టుపక్కల ఉన్న ప్రజలకు తెలియజేసి రోడ్డు ప్రమాదాల నిర్మూలనకు తమ వంతు సాయం అందించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి, పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి, ఏవో పోల గోవర్ధన్ వ్యాయామ ఉపాధ్యాయుడు గంగాపురం రాము, బాలగోని లింగయ్య, రంగినేని అనిత మహమ్మద్ ఫరీద్, వేలుపెల్లి చంద్రశేఖర్, ఉమారాజు మధు విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వడ్త్యా గోపాల్ కుటుంబాన్ని పరామర్శించిన సర్పంచ్

### సర్పంచ్ లలిత భీమ్ సింగ్ నాయక్



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : కొండమల్లేపల్లి మండలం పరిధిలోని దంజీలాల్ తండా గ్రామపంచాయతీకి చెందిన వత్య గోపాల్ ఆకస్మంతంగా మృతి చెందడంతో ఆయన మృతదేహానికి స్థానిక సర్పంచ్ లలిత భీమ్‌సింగ్ నాయక్ నివాళులర్పించారు. గోపాల్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. వడ్త్యా గోపాల్ అంత్యక్రియలు అనంతరం అంత్యక్రియలకు హాజరైన మృతుడి పాలి వారికి, బంధువులకు మిత్రులకు కుటుంబ సభ్యులకు అందరికీ సర్పంచ్ లలిత భీమ్ సింగ్ నాయక్ తన సొంత ఖర్చులతో అన్నదానం నిర్వహించి ఆదుకున్నారు. తన గ్రామపంచాయతీ పరిధిలో ఏ కుటుంబంలో నైనా ఎవరైనా చనిపోతే వారి అంత్యక్రియలు అనంతరం అంత్యక్రియలకు హాజరైన వారికి తాను ఉచితంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ లలిత భీమ్ సింగ్ నాయక్ తెలిపారు. అందులో భాగంగానే గురువారం వడ్త్యా గోపాల్ అంత్యక్రియలు అనంతరం అన్నదాన కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు.

# మమ్మద్ రషీద్‌కు మిత్రులు ఆర్థిక సహాయం



చింతపల్లి, మేజర్‌న్యూస్ : గోడకొండ్ల వెంకటేశ్వర్ నగర్‌కు చెందిన 1992-93 బ్యాచ్కు చెందిన మిత్రులు మహమ్మద్ రషీద్‌కు బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడుతున్నందున అతనికి 60 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఇతనికి ఆలంపల్లి శ్రీనివాస్ ప్రత్యేకంగా ఒక నెలకు సంబంధించిన కోర్సు అయ్యే ఖర్చు తాను చెల్లిస్తానని ఆయన స్పందించారు. ఈ కార్యక్రమంలో బాల్యమిత్రులు హైదరాబాద్ సీనియర్ రిపోర్టర్ మాదారం శ్రీనివాస్, దెంది కొండల్ రెడ్డి, అంగిరేకుల సత్యనారాయణ, ఆంగిరేకుల శ్రీకాంత్, వీరమల్ల యాదయ్య, సందుపట్ల రాజేష్ సాగర్ తదితరులు ఉన్నారు.

# రేపు నల్లగొండ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : తేదీ : 27-01-2024, ఉ.10:00లకు లక్ష్మి గార్డెన్స్‌లో పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని నల్లగొండ నియోజకవర్గ బిఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేయనైనది. ఈ సమావేశంలో రాష్ట్రస్తాయి నాయకులు ముఖ్య అతిథులుగా పాల్గొనేదరు. కావున వివిధ హోదాలో ఉన్న, ముఖ్య నాయకులు, పార్టీ ప్రతినిధులు, పార్టీ ప్రజా ప్రతినిధులు పార్టీ ప్రతినిధులు పట్టణ, మండల, పట్టణ వార్డు, గ్రామస్థాయి, ప్రతి బూత్ కమిటీలు, అనుబంధ సంఘాలు, ముఖ్య కార్యకర్తలు తప్పనిసగా విచ్చేయగలరని పత్రిక ప్రకటనలో కంచర్ల భూపాల్ రెడ్డి కోరారు.